# తాగు నీరు ఆకుచ్చ రంగులో - తాగేదేలా.?

- స్నానం చేస్తే దద్దులు
- 15 రోజులకోసారి మాత్రమే సరఫరా
- దర్గాఖలీజ్ ఖాన్‌లో తాగునీటి దుస్థితి
- పట్టించుకునే నాథుడే లేడా.?
- సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటున్న
- టీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎం.నవీన్ కుమార్ ముదిరాజ్



5

DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం 13-03-2026




# చత్తీష్ గడ్ లో అడవిని వదిలిన అన్నలు...!!

- చత్తీష్ గడ్ లో అడవిని వదిలిన అన్నలు...!!
- దండకారణ్యం సెక్రేటరీ పాపా రావు సైతం లొంగిపోయె...
- తుపాకులతో భారీగా మిలట్రీ 108 మంది సరెండర్...
- చత్తీష్ గడ్ లొ భారీ డంప్ పోలీసులకు చిక్కను...
- రూ3,,29 కోట్లనగదు.. కేజిన్నర బంగారం, పట్టుబడె...

9

ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త మార్చి 12

అడవిలోని అన్నలు చత్తీష్ గడ్ లో పెద్దమొత్తంలో లొంగియోవడం దేశవ్యాప్తంగా సంచలనమైంది గతంలోను ఇప్పుడుకూడ ఎప్పుడు ఈలొంగుబాటు జరుగలేదు తుపాకులు ఎక్కుపెట్టి కాల్చుకుందాం నువ్వా... నేనా అనేవిధంగా అటుపోలీసులు, ఇటుమావొయిస్టులు కయ్యానుకి కాలుదువ్వేది ప్రతీరోజు చత్తీష్ గడ్ ... బీజాపూర్ దంతెవాడ.. సుక్మాజిల్లానొ.. ప్లాంటేషన్ అడవుల్లోనొ ఎదురుకాల్పులు,,ఎన్ కౌంటర్లు మావొయిస్టులు మృతిచెందడం వంటిసంఘటనలు చోటుచేసుకునేది అటువంటిది వేసవికాలం ఎండలుముదరడం చెట్ల ఆకులురాలి అడవులు పల్చబడటం షెల్టర్ జోన్ లేకుండా పోయింది, మరొకవైపున కేంద్రంవిధించిన ఆపరేషన్ కగార్ సమయం మార్చి 30 గడువుదగ్గర పడుతుంది ఈలోగా లొంగిపోతె ప్రాణాలు దక్కుతాయి లేకపోతె ఎన్ కౌంటర్లలొ ఏరిపారేస్తాం అని అమీషా హెచ్చరించిన విషయం విదితమె..

## ప్రజలకు సేవ చేయడం ప్రజా ప్రతినిధుల బాధ్యత

- అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- ప్రజలకు సంక్షేమ పథకాలు చేరేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం ప్రతి ప్రజా ప్రతినిధి బాధ్యత అని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.

11



## డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సులలో పాల్గొన్న మణుగూరు పోలీసు శాఖ..

- డ్రగ్స్ రహిత తెలంగాణా నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు..

8







# రంజాన్ సందర్భంగా పేదలకు రేషన్ కిట్లు, బట్టల పంపిణీ

- ముఖ్య అతిథిగా హాజరైన మోటివేషనల్ స్పీకర్ అబ్దుల్ రెహమాన్
- పాల్గొన్న మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ సహా పలువురు ప్రముఖులు

**శామీర్ పేట,మార్చ్ 12,(డిడి9 వార్త)**

శామీర్ పేట మండలం తూముకుంటలోని అక్సా వెల్ఫేర్ అసోసియేషన్ (Reg. No. 778/2023) ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గురువారం పేద ప్రజలు మరియు మున్సిపల్ సిబ్బందికి రేషన్ కిట్లు, బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మందికి రేషన్ కిట్లు మరియు చీరలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముంబై నుండి విచ్చేసిన మోటివేషనల్ స్పీకర్ అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్, చంద్రశేఖర్ యాదవ్, కృష్ణారెడ్డి, ఈశ్వర్ గౌడ్, రాజు యాదవ్, మధుసూదన్ రెడ్డి, దావూదీయ మస్జిద్ అధ్యక్షుడు బాబాగారు, ఖైరా ఫౌండేషన్ చైర్మన్ మహమ్మద్ ముదస్సిర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ రంజాన్ మాసంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ అక్సా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మహబూబ్ జానీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆల్లపాడులో ఉచిత పశువైద్య శిభిరం ప్రారంభించిన సర్పంచ్

**బోనకల్,మార్చి12,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలోని రైతు సోదరులు పశువులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్రామంలోనీ పశువైద్య శిభిరమును ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరావుతో కలసి మండల పశువైద్యాధికారి డాక్టర్ అన్వేష్ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు 66 పశువులకు ,పశుగణాభివృది సంస్థ ఆధ్వర్యంలో 21 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు చేసినట్లు తెలియజేశారు,కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీ బండి పుల్లయ్య లైవ్ స్టాక్ అసిస్టెంట్ వెంకటనారాయణ,నాగేంద్ర,రవికృష్ణ, శ్రీకాంత్, పశుమిత్ర త్రివేణి,పశుగణాభివృది సంస్థ సూపర్వైజర్ మోత్కూరు వెంకయ్య, గోపాలమీత్ర అశోక్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య

# శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట

- విగ్రహా దాత పీడీ వీటీవీ రమణారావు ఆధ్వర్యంలో నిర్వహణ
- ముఖ్య అతిథిగా హాజరైన ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ జీడి జనార్ధన్ రావు

**వెంకటాపూరం,మార్చ్ 12,(డిడి9 వార్త):**

వెంకటాపురం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గురువారం శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విగ్రహ దాత పాఠశాల డిప్యూటీ వార్డెన్ వీటీవీ రమణారావు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సుమారు 200 కిలోల బరువున్న విగ్రహాన్ని ప్రతిష్టించారు.

ఈ సందర్భంగా విగ్రహ దాత రమణారావును అతిథులు అభినందించారు.

ఈ కార్యక్రమానికి ఐటిడిఏ ఏటూరునాగారం డిప్యూటీ డైరెక్టర్ జీడి జనార్ధన్ రావు, మండల విద్యాధికారి సత్యనారాయణ, హెచ్ఎం రవీందర్, వార్డెన్ కుమారస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# కాసిందేవి పేటలో ఇఫ్తార్ విందు సర్పంచ్

- ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు
- సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్



**డీ డీ 9 వార్త, ములుగు :**

కాసిందేవిపేట గ్రామంలోని మదీనా మసీదులో రంజాన్ రోజాదారులకు ఇఫ్తార్ విందు ఇచ్చి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్ గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ యొక్క విశిష్టత పేద ప్రజల ఆకలి దప్పులను తెలుసుకోవడానికి మరియు దాన ధర్మాలు చేయడానికి ఏర్పాటు చేసినదని మరియు ప్రత్యేక ఆరాధన చేసి తమ తప్పులను వేడుకునే గొప్ప నేల అని వారికి ఇస్తారు విందు ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నాను అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చాంద్ పాషా గారు ఉప సర్పంచ్ సుదర్శన్ గారు లియాకత్ గారు, మజీద్ కమిటీ అధ్యక్షులు అంకుష్ గారు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రాజా హుస్సేన్ గారు, భాస్కర్ గారు, స్వామి గారు, సిరాజ్ గారు, అజరుద్దీన్ గారు, అజిత్ పాషా గారు, స్వామి రావు గారు, అక్బర్ గారు, రఫీ గారు, అక్రమ్ గారు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవుల సీతారాముల ఆశయ సాధన కోసం పనిచేయడమే అసలైన నివ్వాలి

**బోనకల్,మార్చి12,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని చొప్పకట్ల పాలెం గ్రామ సిపిఎం సీనియర్ నాయకుడు ఆవుల సీతారాములు సంస్మరణ సభను గురువారం చొప్పకట్లపాలెంలో పార్టీ గ్రామ కార్యదర్శి చలమల హరికిషన్ రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఆవుల సీతారాములు సంస్మరణ స్థూపాన్ని వద్ద సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, పెద్దబీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావులు ఆవుల సీతారాములు గురించి మాట్లాడుతూ సీతారాములు ఎల్లప్పుడూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడని, పార్టీ నియమాలు ఎన్నడూ ఉల్లంఘించలేదని, చొప్పకట్లపాలెంలో సిపిఎం ఎదుగుదలకు ఎనలేని కృషి చేశారని, ఆయన మరణం ఈ గ్రామ పార్టీకి లోటని ఈ గ్రామ శాఖ సభ్యులందరూ ఐక్యంగా ఆయన అడుగుజాడల్లో నడిచి పార్టీ బలోపేతానికి కృషి చేసినప్పుడే ఆయన ఆశయాలను సాధించిన వారమైతామని అన్నారు.

ఈ సంస్మరణ సభలో పార్టీ బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నర్సయ్య, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, శాఖా కార్యదర్శులు బోయినపల్లి పున్నయ్య, బండి శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు చలమల హరికిషన్ రావు, ఉన్నాం వెంకటేశ్వర్లు, బూసి వెంకటేశ్వర్లు మరియు శాఖ సభ్యులు పార్టీ అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నాన్నే మా గురువు...

- తండ్రికి తగ్గ తనయులు, కుమార్తెలు
- ఆ కుటుంబానికి పాటంటే ప్రాణం
- వృత్తులు వేరైనా ప్రవృత్తి ఒక్కటే
- సింగర్_టీచర్_ అసోసియేటెడ్ ప్రొఫెసర్ గా
- వారంతా వృత్తి టీచర్ ప్రవృత్తి గాయకులు





**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు జిల్లా మదనపల్లి గ్రామానికి చెందిన పోరిక వారి కుటుంబం పాటే ప్రాణంగా నిలుస్తున్నారు. కుటుంబంలో ఉన్న అందరికీ పాటలు అంటే మహా ఇష్టం. తన తండ్రి పోరిక శ్యామల్ ములుగు ప్రాంతంలో (50 సంవత్సరాలుగా) మొదటి నుండి సీనియర్ గాయకుడు కళాకారుడు సుపరిచితుడు. అతనికి ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోరిక బాలాజీ, పోరిక రాజకుమార్ లు ఉపాధ్యాయులు కాగా పోరిక నాగమణి కాకతీయ యూనివర్సిటీలో అసోసియేటెడ్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. పోరిక కృష్ణవేణి మాత్రం వైద్యురాలిగా సేవలందిస్తున్నారు. పోరిక సర్దార్ రైల్వే శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు.

కుటుంబ సభ్యులందరూ కూడా వృత్తులు వేరైనా ప్రవృత్తి మాత్రం గాయకులుగా ఉన్నారు. సినిమా పాటలు, భక్తి పాటలు, జానపద గేయాలు ఎంతో శ్రావ్యంగా పాడుతుండడం వారి యొక్క నైపుణ్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు. పోరిక్ నాగమణి ఎం.ఏ వరకు చదివి పీహెచ్డీ పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా అసోసియేటెడ్ లెక్చరర్ గా ఎంపికయ్యారు. మొదట ములుగు డిగ్రీ కళాశాలలో పనిచేసిన ఆమె ఇటీవల కాకతీయ డిగ్రీ కాలేజీ హనుమకొండకు బదిలీపై వెళ్లారు. ఉపాధ్యాయ వృత్తిలో 10 సంవత్సరాలు సేవలందించిన నాగమణి ఉపాధ్యాయురాలుగా గాయకురాలుగా ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరికి సుపరిచితురాలు.

## సి సి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 13:**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ లో గ్రామ కాలని ప్రజల కు వర్షాకాలం ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రధాన రహదారి నుండి గ్రామ రోడ్డు వరకు సిసి రోడ్డు పనులను సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ మాట్లాడుతు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తున్నానని తెలియజేయడం జరిగింది. రాబోయే కాలంలో కూడా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ కాలనీలో సిసి రోడ్డు ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్ తెలిపారు. అనంతరం సర్పంచ్ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి ప్రజలు సర్పంచికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంగోతు రవి కుమార్ నాయక్ ,పాలకవర్గం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## వి ఆర్ పి, పార్టీ రామగుండం మున్సిపల్
# ఇంచార్జిగా మానాల భవాని శంకర్ నియామకం

**డిడి9వార్త / రామగుండం మర్చి 13:**
ఈరోజు ఎన్ టి పి సి పార్టీ కార్యాలయం నందు.. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మన్మోహన్ తమ్మెర విద్యార్థుల రాజకీయ పార్టీ కార్యవర్గ సభ్యులు, ఎన్నికల ప్రణాళిక చైర్మన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు..., ముఖ్య అతిథిగా.. విచ్చేసి సమావేశాన్ని నిర్వహించారు.. రానున్న రోజుల్లో విద్యార్థుల రాజకీయ పార్టీ బలోపేతం చేయడానికి కార్యనిర్వహణ ప్రణాళికను గురించి చర్చిస్తూ.. నిరుద్యోగులకు మరియు నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉండి వాళ్ల కొరకు పోరాడే పార్టీ మన విద్యార్థుల రాజకీయ పార్టీ అని వారి సమస్యల కోసం అహర్నిశలు శ్రమించాలని .. నిరుద్యోగులకు జరుగుతున్న అనేక అన్యాయాల గురించి సుదీర్ఘంగా చర్చించి కార్యాచరణ ఏర్పాటు చేయడం జరిగిన అనంతరం. రామగుండం మున్సిపాలిటీ ఇంచార్జ్ గా మానాల భవాని శంకర్ ని నియమించడం జరిగింది.ఈ మేరకు భవాని శంకర్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో ఈ బాధ్యతను తమకు కేటాయించినందుకు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.. రానున్న రోజుల్లో పార్టీని బలపరిచేందుకు తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని ఆయన తెలిపారు.. మరియు మన్మోహన్ తమ్మెర కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో "మన్మోహన్ తమ్మెర "విద్యార్థుల రాజకీయ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..ఎన్నికల ప్రణాళిక చైర్మన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, తో.పాటు "బుట్టి శ్రీనివాస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు" మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.





## పర్ణశాల పంచాయతీలో కోనో కార్పొరేస్ మొక్కలను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

- మార్చ్ 11న పర్ణశాల పంచాయతీలో దర్శనమిస్తున్న కోనో కార్పొరేస్ చెట్లు ప్రచురితమైన వార్త పాటకులకు విధితమే
- స్పందించిన పంచాయతీ అధికారులు

**మార్చి 12 దుమ్ముగూడెం DD9 వార్త**
దుమ్ముగూడెం మండలం పర్ణశాల పంచాయతీలో కోనో కార్పొరేస్ మొక్కలు ఉండడంతో డి డి 9 వార్త మార్చి 11న పర్ణశాల పంచాయితీలో దర్శనమిస్తున్న కోన కార్పొరేస్ చెట్లు అనే వార్త విలువరించింది. దీంతో స్పందించిన పంచాయతీ అధికారులు వెంటనే తమ సిబ్బందితో కొనో కార్పొరేస్ మొక్కలను గురువారం నాడు తొలగించడం జరిగింది



## ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డుకు సీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

- 41 ఏళ్ల సేవలకు అభినందనలు తెలిపిన పోలీస్ అధికారులు

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 12 (డిడి9 వార్త):**
పోలీస్ శాఖలో గత 41 సంవత్సరాలుగా హోంగార్డుగా సేవలందించిన వి. సత్యనారాయణ (607), పెద్దపల్లి సబ్ యూనిట్‌కు చెందిన వారు ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆయనకు ఆత్మీయంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సత్యనారాయణకు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఆయన పోలీస్ శాఖకు అందించిన సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

వి. సత్యనారాయణ పెద్దపల్లి సబ్ యూనిట్ లో విధులు నిర్వహించడంతో పాటు కరీంనగర్‌లోని రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో కూడా తన సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



# నరికారు వదిలేసారు

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం
- ఏదైనా ప్రమాదం జరిగితేనే చెట్టు కొమ్మలను తొలగిస్తారా అంటున్న స్థానిక ప్రజలు

**మార్చ్ 12 దుమ్ముగూడెం డిడి9 వార్త**

భద్రాచలం చర్ల ప్రధాన రహదారి పర్ణశాల అడ్డరోడ్డు వద్ద కరెంట్ లైన్ వేసే పనిలో భాగంగా భారీ వృక్షం అడ్డొచ్చిందని వాటి కొమ్మలను విద్యుత్ అధికారులు నరికి వేశారు.ఇది జరిగి సుమారుగా వారం రోజులు గడిచినాయి. నిత్యం చర్ల భద్రాచలం మధ్యలో వేలాది వాహనాలు తిరుగుతూ ఉంటాయి కాబట్టి ప్రధాన రహదారిని అనుకొని ఉన్న చెట్టు కొమ్మలను విద్యుత్ అధికారులు తక్షణం తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఆ కొమ్మల వలన ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. వెంటనే చెట్టు కొమ్మలు తొలగించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రాజకీయ జోక్యంతో సింగరేణిని దివాలా తీయించారు

- కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధం కావాలి
- ఏఐటియుసి నేత కొరిమి రాజ్‌కుమార్ పిలుపు




**పెద్దపల్లి బ్యూరో, మార్చి 12 (డిడి9 వార్త):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సింగరేణి సంస్థను ఆదుకుంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పడిన ప్రభుత్వాలు విపరీత రాజకీయ జోక్యంతో సంస్థను దివాలా తీయించే పరిస్థితికి తెచ్చాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్-ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తీవ్రంగా విమర్శించారు.

గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..., తెలంగాణ ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన సుమారు 51 వేల కోట్ల బకాయిలను 13 సంవత్సరాలు దాటినా ఇప్పటికీ చెల్లించలేదని ఆరోపించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం మరియు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందాయని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో గుర్తింపు సంఘం అయిన ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని తెలిపారు.

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు గడిచినా, స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో యాజమాన్యం అంగీకరించిన కొన్ని సమస్యలపై ఇప్పటివరకు అమలుకు సంబంధించి సర్క్యులర్లు జారీ చేయలేదని రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ముఖ్యంగా మారుపేర్ల విజిలెన్స్ కేసులు, సొంత ఇంటి పథకం, పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ సమస్య, డిస్మిస్ అయిన కార్మికులకు మరో అవకాశం కల్పించడం వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమస్యలను పరిష్కరించకుండా యాజమాన్యం నిర్లక్ష్యం చూపుతున్న దున ఈ నెల 17 నుంచి 30 వరకు సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను కార్మికులు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లాగౌడ్, వై.వి. రావు, కేంద్ర కార్యదర్శులు కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ. గౌస్, ఆకునూరి శంకరయ్య, దాసరి శ్రీనివాస్, మిట్టపల్లి మొగిలి, దొరగండ్ల మల్లయ్య, ఏ.వి.ఎస్. ప్రకాష్, వినయ్ కుమార్, దేవేందర్ రెడ్డి, ఏ. రవి కుమార్, పదాల కనకరాజు, గంగారపు చంద్రయ్య, చెప్యాల మహేందర్ రావు, ఎజ్జ రాజయ్య, కలవల జగన్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

- ఆర్జీ–1 ఏరియా ఆధ్వర్యంలో 103 మందికి వైద్య పరీక్షలు – సీజనల్ వ్యాధులపై అవగాహన

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 12 (డిడి9 వార్త):** రామగుండం ఆర్జీ-1 ఏరియా పరిధిలోని ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా జి.యం శ్రీ డి. లలిత్ కుమార్ సూచన మేరకు లింగాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఆర్జీ-1 ఎస్.ఓ టు జి.యం శ్రీ కే. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా కే. చంద్రశేఖర్ మాట్లాడుతూ..., సింగరేణి ప్రభావిత గ్రామమైన లింగాపూర్ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులతో పాటు ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్యంపై కూడా సంస్థ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని పేర్కొన్నారు.

ఈ వైద్య శిబిరంలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన జ్వరం, జలుబు, బీపీ, షుగర్ తదితర ఆరోగ్య సమస్యలపై 103 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. వేసవి కాలం దృష్ట్యా అనారోగ్య సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ అవగాహన కల్పించారు.




ఈ కార్యక్రమంలో లింగాపూర్ 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజని రవి, డాక్టర్ కారం పద్మ, డాక్టర్ ఆదినారాయణ, మేడిపల్లి గ్రూప్ ఏజెంట్ ఎల్. రమేష్, డీజీఎం సివిల్ వరప్రసాద్, మేడిపల్లి ఓసీపీ మేనేజర్ మల్లికార్జున్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఎర్రబెల్లి దయాకర్ రావు – ఉషారాణి దంపతుల 50వ వివాహ వార్షికోత్సవ వేడుకలు

**పాలకుర్తి మార్చి 12(డిడి 9 వార్త)**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూర్ వెంకటేశ్వరపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు ఉషారాణి గారి దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు

కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ నాయకులు, అభిమానుల సమక్షంలో ఈ వేడుకలు భక్తి భావంతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దంపతులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం మరింత సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు అనంతరం వారు మాట్లాడుతూ

మాకు ఎంతో ఆనందమైన ఈ జీవితం ప్రజల కోసం అంకితం వర్ధన్నపేట పాలకుర్తి ప్రజలు చూపుతున్న ఆప్యాయత ఆదరణ మాకు గర్వకారణం భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత శ్రద్ధ పెట్టి మీ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇస్తున్నాము



# పరీక్షల సమయంలో విద్యార్థులతో కూలి పని చేయించడం ఎంతవరకు సమంజసం.?

- గిరిజన విద్యార్థులు అంటే ఎందుకింత నిర్లక్ష్యం.?

**గుండాల మార్చి 12 (డీ డీ 9 వార్త).** గుండాల మండలంలో ఉన్న గురుకుల పాఠశాలలో జరిగిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. పరీక్షల సమయంలో అక్కడి విద్యార్థులతో కూలి పనులు చేయించారని ఆరోపణలు వెలువడ్డాయి. పాఠశాలలో ఉన్న పాత ఇనుప పెట్టెలు, బిందెలను విద్యార్థులతో మోపించి తూకానికి వేసి అమ్మించడం జరిగింది అనే విషయం వెలుగులోకి వచ్చింది.విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టాల్సిన పరీక్షల సమయంలో ఈ విధంగా కూలి పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గురుకుల పాఠశాలలకు గిరిజన విద్యార్థులు ప్రధానంగా చదువు కోసం వస్తారు. అయితే, వారికి సరైన విద్యా వాతావరణం కల్పించాల్సిన సమయంలో ఇలాంటి పనులు చేయించడం పట్ల స్థానిక ప్రజలు,విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఈ ఘటనపై ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్కే షాహిద్ తీవ్రంగా స్పందించారు. గిరిజన విద్యార్థుల పట్ల జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ, వెంటనే ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులైన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి నిజానిజాలు బయటపెట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.






# భూపాలపల్లిలో సింగరేణి సెక్యూరిటీ కార్మికులపై కొత్త నిబంధనలు

- **18 ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ సెక్యూరిటీ కార్మికులను ఇంటికి పంపే ప్రయత్నం**
- **నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఐఎఫ్టియు డిమాండ్**



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 12 (డిడి9 వార్త):** భూపాలపల్లి డివిజన్‌లో సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ కార్మికుల టెండర్‌లో కొత్త నిబంధనలు ప్రవేశపెట్టి ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులను ఇంటికి పంపించే చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు కొత్తగూడెంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో సెక్యూరిటీ జీఎం జి.వి. కిరణ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సింగరేణిలో కాంట్రాక్టు సెక్యూరిటీ టెండర్లు కొత్తగా వచ్చినప్పుడు భూములు కోల్పోయిన కుటుంబాల పిల్లలు, రిటైర్మెంట్ అయిన పర్మినెంట్ కార్మికుల పిల్లలు మరియు ప్రభావిత గ్రామాల యువతకు ఉపాధి కల్పించేందుకు యాజమాన్యం ముందుగా పత్రిక ప్రకటన జారీ చేసి దరఖాస్తులు స్వీకరిస్తుంది. అనంతరం రన్నింగ్, హైట్, వెయిట్, మెడికల్, విద్యా అర్హతలు వంటి నిబంధనలను పరిశీలించి రిక్రూట్మెంట్ నిర్వహించడం జరుగుతుంది.

అయితే భూపాలపల్లి డివిజన్‌లో గత 10 నుంచి 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు సెక్యూరిటీ కార్మికులు ఉన్నప్పటికీ, కొత్త టెండర్ పేరుతో కొత్త నిబంధనలు తీసుకువచ్చి ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులను ఇంటికి పంపించే ప్రయత్నం జరుగుతుందని సంఘం నాయకులు ఆరోపించారు.

ఈ విషయాన్ని కొత్తగూడెంలో సెక్యూరిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అయినప్పటికీ యాజమాన్యం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే పాత కార్మికుల కుటుంబాలతో కలిసి భూపాలపల్లి జీఎం కార్యాలయం మరియు కొత్తగూడెం హెడ్ ఆఫీస్‌ను ముట్టడి చేసే కార్యక్రమం నిర్వహిస్తామని సంఘం హెచ్చరించింది.

ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న, రాష్ట్ర నాయకులు ఎన్. సంజీవ్, కార్మికులు మేకల సతీష్, జిట్టె బోయిన శంకర్, ములుగురి రాజు, భోగి రాజేందర్, మారం రామ్ రెడ్డి, జే. కుమారస్వామి, జోరు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దు చేయాలి కలెక్టర్‌కు సర్పంచుల సంఘం ఫిర్యాదు

- **అభివృద్ధి పనులు నిలిపేస్తున్న ఉప సర్పంచులు..?**
- **ఉప సర్పంచుల రాజకీయాల వల్ల అభివృద్ధి ఆగుతోంది...**
- **కొత్తూరు సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ సంచలన వ్యాఖ్యలు..**

**కొత్తూరు 12 మార్చి డిడి 9 వార్తా ప్రతినిధి**

అభివృద్ధి పనులకు అడ్డం పడుతూ.. రాజకీయ వైషమ్యాలను సృష్టిస్తూ.. గ్రామాల అభివృద్ధి జరగకుండా ఇబ్బందులు పెడుతున్న "ఉప సర్పంచ్" ల చెక్ పవర్ ను రద్దు చేయాలని కొత్తూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు "ఎర్రోళ్ల జగన్" డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు ఆయన ఫిర్యాదు చేశారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన చెక్కులకు సంబంధించి సర్పంచ్, ఉప సర్పంచ్ ల సంతకాలు అవసరం ఉండగా, పార్టీలపరమైన వివాదాలతో ఉపసర్పంచులు సంతకాలు చేయకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన ఫిర్యాదులో తెలియజేశారు. వీరి చర్యల వల్ల గ్రామీణ ప్రాంతాలలో వీధి దీపాల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, కాలువల నిర్మాణం, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీరు వంటి పనులు ముందుకు సాగక గ్రామ ప్రజలతో తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని, పాలనపరంగా తీవ్ర ఇబ్బందులు



ఎదురవుతున్నాయని ఆరోపించారు. పార్టీపరమైన విభాగాలతో ఉపసర్పంచులు రాజకీయాలు చేస్తూ పాలనను ముందుకు సాగనివ్వకపోవడంతో పాలనా వ్యవస్థ స్తంభించిపోతుందని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపసర్పంచ్లు బ్లాక్మెయిల్ సంస్కృతిని ప్రోత్సహిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అందుకే పాలన సౌలభ్యత కోసం ఉపసర్పంచ్ ల చెక్ పవర్ ను రద్దు చేయాలని కోరారు. ప్రత్యామ్నాయంగా గ్రామ కార్యదర్శి, లేదా మండల అభివృద్ధి అధికారికి బాధ్యతను అప్పగించాలని సూచించారు. ఈ సమస్యపై ప్రభుత్వానికి ప్రత్యేక నివేదిక పంపి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇది గ్రామాల అభివృద్ధికి దోహదం చేస్తుందని, అభివృద్ధిలో రాజకీయాలను దూరం చేస్తుందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. వార్డు సభ్యుల సంతకాలతో కూడిన ప్రతిని జిల్లా కలెక్టర్ కు ఆయన పంపించారు..

# తాగు నీరు ఆకుచ్చ రంగులో – తాగేది ఎలా..?

- **స్నానం చేస్తే దద్దులు**
- **15 రోజులకోసారి మాత్రమే సరఫరా**
- **దర్గాఖలీజ్ ఖాన్‌లో తాగునీటి దుస్థితి**
- **పట్టించుకునే నాథుడే లేడా..?**
- **సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటున్న**
- **టీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎం.నవీన్ కుమార్ ముదిరాజ్**






**రాజేంద్రనగర్, మార్చి 12 (డిడి9 వార్త**

సర్కిల్ కిస్మత్పూర్ 122 వ డివిజన్ పరిధిలోని దర్గాఖలీజ్ ఖాన్ ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. వేసవికాలం మొదట్లోనే తీవ్ర తాగునీటి ఎద్దడి మొదలైంది.గత 15 రోజులుగా పైపుల ద్వారా వచ్చే నీరు ఆకుపచ్చ రంగులో వస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగడానికి పనికిరాని పరిస్థితిలో ఉన్న ఈ నీటితో స్నానం చేసినా శరీరమంతా దద్దులు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సమస్యపై పలుమార్లు జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం చూపలేదని ప్రజలు అంటున్నారు. ప్రస్తుతం ఎండాకాలం ప్రారంభమవడంతో పాటు రంజాన్ పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో నీటి సమస్య మరింత ఇబ్బందిగా మారిందని వారు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్రజలు ఈ నీటిని ఎలా ఉపయోగించుకోవాలనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి దర్గా ఖలీజ్ ఖాన్ ప్రాంతంలో ఉన్న నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, 122వ డివిజన్‌కు చెందిన ఎం.నవీన్ కుమార్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.





# ఇంటర్ పరీక్షలకు వెళ్తూ ఇద్దరు యువకుల మృతి

- **గుర్తు తెలియని వాహనం "ఢీ" కొట్టి పరారీ**
- **కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**రాజేంద్రనగర్, మార్చి 12 డిడి 9 వార్త**

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాయడానికి బయలుదేరిన ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు.ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కొత్తూరు గ్రామం అదే మండలానికి చెందిన విక్కీ సింగ్ (22),సూరజ్ (17) అనే ఇద్దరు యువకులు ఉదయం ఇంటర్ మొదటి సంవత్సర పరీక్ష రాయడానికి ద్విచక్ర వాహనం పై శంషాబాద్‌కు బయలుదేరారు.ద్విచక్ర వాహనాన్ని విక్కీ సింగ్ నడుపుతుండగా, సూరజ్ వెనుక కూర్చున్నాడు. ఉదయం సుమారు 7:40 గంటల సమయంలో జాతీయ రహదారి -44 పై మదనపల్లి పాత తాండా గ్రామ పరిధిలోకి రాగానే, గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి అతివేగంగా దూసుకు వచ్చి ద్విచక్ర వాహనాన్ని 'ఢీ'కొట్టింది.ఈ ప్రమాదంలో ఇద్దరూ రోడ్డుపై పడిపోగా, అదే వాహనం వారిపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన వాహనం డ్రైవర్ ఆపకుండా అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంషాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తెలిపారు.



# క్షేత్రస్థాయి అభివృద్ధిలో ప్రజాప్రతినిధులే కీలకం

**మణుగూరు. మార్చి 12 (డి డి 9వార్త)**

క్షేత్రస్థాయిలో గ్రామాలు, మరియు పట్టణాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులే కీలకం అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. గురువారం నాడు కొత్తగూడెం క్లబ్ లో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు నిర్వహించిన ఒకరోజు ప్రత్యేక శిక్షణా తరగతులలో ఆయన పాల్గొని మాట్లాడారు."ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"కార్యక్రమం ద్వారా గ్రామాలు,పట్టణాల రూపురేఖలు మార్చేందుకు మంచి అవకాశం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాప్రతినిదులందరూ అభివృద్ధి కి బాసటగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్,CEO నాగ లక్ష్మి,DPO సుధీర్, మరియు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

- **పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి. - జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు :**

మార్చి14వ తేదీ నుండి నిర్వహించబోతున్నటువంటి పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 20 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని వీటిలో జిల్లా మొత్తంలో 3290 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని, పరీక్షల నిర్వహణలో 20 మంది చీఫ్ సూపరింటెండెంట్, 20 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్ మరియు 200 మంది ఇన్విజిలేటర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షల నిర్వహణలో పాల్గొంటారని వారు తెలిపారు. మరియు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించుటకు, చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లకి డీఈవో ఈ క్రింది సూచనలు చేయడం జరిగింది: పరీక్షా కేంద్రంలోకి ఎవరికీ కూడా ఎటువంటి మొబైల్ ఫోన్ లు మరియు ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదు.

ప్రతి పరీక్షా కేంద్రం వద్ద క్లాక్ రూమ్ ఏర్పాటు చేసి విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు సందర్శనకు వచ్చే ఉన్నతాధికారుల వస్తువులు ఏమైనా ఉన్నట్లయితే అక్కడ భద్రపరచాలి. పరీక్ష జరుగుతున్న సమయంలో మొదటి అరగంట లోగా పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ ఎస్కార్ట్ వారి ఫోన్ ద్వారా విద్యార్థుల హాజరు వివరాలను ఉన్నత అధికారులకు తెలియచేయాలి. చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులు ప్రతీరోజూ ప్రశ్నపత్రాల సీల్ ఓపెన్ చేయడం, వితరణ చేయడం మరియు జవాబు పత్రాలను సీల్ చేయడం వంటి ముఖ్యమైన పనులన్నింటిని సీసీ కెమెరాలో నమోదు అయ్యేలా పనులు చేయాలి. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారులు, కస్టోడియన్ మరియు జాయింట్ కస్టోడియన్ లు పోలీస్ అధికారుల సమక్షంలో పరీక్ష జరిగే రోజుకు సంబంధించిన ప్రశ్న పత్రాల బాక్స్ సీల్ ఓపెన్ చేసి పోలీస్ ఎస్కార్ట్ సహాయంతో మాత్రమే సకాలంలో పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తీసుకెళ్లాలి. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధిగా అమలు చేయాలి. విద్యార్థులను స్క్రీనింగ్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష గదిలోకి అనుమతించాలి. విద్యార్థినుల స్క్రీనింగ్ కోసం మహిళా ఉపాధ్యాయుల సహాయం తీసుకోవాలి.

చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంట్ అధికారులు ఇన్విజిలేటర్లకు పరీక్ష ప్రారంభానికి ఒకరోజు ముందుగానే సమావేశం నిర్వహించి తగిన సూచనలు చేయవలెను. చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులు పరీక్ష పూర్తయిన అనంతరం సమాధాన పత్రాలను కెమెరా పర్యవేక్షణలో క్లాత్ బ్యాగ్ లో సీల్ చేసి పోలీస్ ఎస్కార్ట్ సమక్షంలో పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ చేయగలరు. ప్రతీ పరీక్షా కేంద్రంలో లాగ్ బుక్ తో పాటు అన్ని రకాల రిజిస్టర్ లను నిర్వహించాలి. చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంట్ అధికారులు సమయసారిణి ప్రకారం పరీక్షా విధులు నిర్వహించాలి . పదవ తరగతి పరీక్షల



ఏర్పాట్లలో భాగంగా నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో ఆర్టీసీ బస్సులు పరీక్షల సమయంలో విద్యార్థులకు అందుబాటులో ఉండేలా షెడ్యూల్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించడం జరిగింది. కావున పరీక్షల సమయంలో బస్సులు ఎక్కువగా నడిపి విద్యార్థులకు సహకరించాలని ఆర్టీసీ వారిని కోరడం జరిగింది.

**విద్యార్థులకు సూచనలు:**

విద్యార్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకూడదు. విద్యార్థులు తప్పనిసరిగా ప్రతీరోజు హాల్ టికెట్ తెచ్చుకోవాలి. లేనియెడల పరీక్షా కేంద్రంలోకి అనుమతించే అవకాశం లేదు. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి ముందురోజే పరీక్షా కేంద్రాన్ని సందర్శించుకోగలరు. పరీక్షా సమయంలో విద్యార్థులందరూ పరీక్షా కేంద్రంలోనే ఉండాలి. మధ్యలో పరీక్షా కేంద్రం నుండి బయటకు రాకూడదు. పరీక్షా ప్రారంభం రోజుకన్నా ముందే మీ సంబంధిత హాల్ టికెట్ పై ఉన్న వివరాలను సరిచూసుకోవాలి. ఏమైనా పొరపాట్లు ఉంటే పరీక్ష ప్రారంభానికి ముందే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కు సమాచారం ఇచ్చి సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి. ప్రతీరోజు ఉదయం 8.30 గం లోగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. పరీక్ష జరుగుతున్న సమయంలో ముందుగానే ఓఎంఆర్ షీట్ పై ఉన్న వివరాలను ప్రతీరోజు విధిగా సరి చూసుకోవాలి. విద్యార్థులు మీ హాల్ టికెట్ నెంబర్ ను ప్రశ్నా పత్రం మీద తప్ప ఎక్కడ కూడా రాయకూడదు. ప్రధాన సమాధాన పత్రం నెంబర్ ను మీ గ్రాఫ్ పేపర్ పై, పార్ట్ బి పేపర్ పై రాయండి. ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్థులు వ్యక్తిగతంగా పారదర్శక వాటర్ బాటిల్ తెచ్చుకునే అవకాశం ఉన్నది. విద్యార్థులు వ్యక్తిగతంగా ఎవరి పెన్నులు, పెన్సిళ్లు, అవసరమైన వస్తువులు వాళ్ళే తెచ్చుకోవాలి. వేరే వారి వస్తువులను అడిగి వాళ్ళను ఇబ్బంది పెట్టకూడదు. ఏ సి జి ఈ కన్నం వినోద్ కుమార్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు చాలా అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లో అయినా లేదా సమాచారం నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారి నెంబర్ 8977924554 మరియు ఏసీజీ ఈ నెంబర్ 9553760698 సంప్రదించగలరు. మరియు కంట్రోల్ రూమ్ నెంబర్ 9959965922 ని సంప్రదించగలరు.

విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను గంట ముందు పరీక్షా కేంద్రం వద్ద విడిచి విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష రాసేలా సహకరించగలరు.



# విద్యార్థులకు స్టడీ చైర్స్ అందజేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కుంజ సూర్య

**గోవిందరావుపేట,మార్చి 12( డి డి 9 వార్త)**

పస్రా జడ్పి ఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి,సీతక్క తనయుడు కుంజ సూర్య స్టడీ చైర్స్ గురువారం అందజేశారు.విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చొని చదువుకోవడానికి వీలుగా ఈ స్టడీ చైర్స్‌ను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ తమ సహకారం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ,మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ, పీఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రవణ్, సురేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సులలో పాల్గొన్న దుమ్ముగూడెం పోలీసు శాఖ

- **డ్రగ్స్ రహిత తెలంగాణా నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు..**
- **పోలీస్ మరియు ఈగల్ టీం అధికారుల అవగాహన సదస్సు**

**దుమ్ముగూడెం మార్చి 12 డిడి 9వార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "డ్రగ్స్ రహిత తెలంగాణ డ్రగ్స్ రహిత జనరేషన్" అనే బృహత్తర కార్యక్రమానికి తెలంగాణ లోని అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని,తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించేందుకు అందరం కలిసి కృషి చేయాలని దుమ్ముగూడెం సిఐ మరియు ఈగల్ టీం అధికారులు అన్నారు.గురువారం నాడు పర్ణశాల పంచాయతీ ఆఫీసులో ఏర్పాటుచేసిన డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ముఖ్యంగా యువతను చైతన్యవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పోలీస్ అధికారులు మరియు ఈగల్ టీం అధికారులతో పాటు పంచాయతీ సెక్రటరీ మరియు వివిధ రాజకీయ పార్టీ నేతలు ఆశ వర్కర్లు విద్యార్థులు గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ పోరాటంతోనే దిగివచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..

**మణుగూరు. మార్చి 12 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు గురువారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేత ఘటనను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పోరాటంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి స్పందించాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ_ _ _ పేదల ఇళ్లను కూల్చివేసి కుటుంబాలను రోడ్డున పడేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదలపై ఈ విధమైన అన్యాయం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వభావాన్ని బయటపెడుతుందని విమర్శించారు. వెలుగుమట్ల భూదాన్ భూముల పునరావాస కేంద్రం అయిన అంబేద్కర్ భవన్ నుంచి బాధితులను అధికారులు ఖాళీ చేయిస్తున్నారని తెలిపారు. అసలైన లబ్ధిదారులకు లిస్టులో పేరు రాలేదని,అనర్హులకు మాత్రం లిస్టులో చోటు కల్పించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. “ఇక్కడి నుంచి ఖాళీ చేస్తే మేము ఎక్కడికి వెళ్లాలి?” అంటూ బాధితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని, ఇప్పటికే ఉన్న ఇళ్లను కూల్చివేసి ఇప్పుడు పునరావాస కేంద్రం నుంచి



కూడా పంపిస్తే వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ మోసం అని, పేదల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందని మండిపడ్డారు.

వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్క బాధితునికి పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఎంతమంది ఇళ్లు కూల్చివేయబడ్డాయో ఆ కుటుంబాలందరికీ నష్టపరిహారం చెల్లించి, వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు గారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి బాధితులకు న్యాయం సాధిస్తామని హెచ్చరించారు.

# యూజీడీ పనులపై పూర్తి స్థాయి విచారణ జరపాలి

- **విచారణ పూర్తయ్యే వరకు బిల్లులు నిలిపివేయాలి**
- **రామగుండం కమిషనర్‌కు సీపీఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య వినతి**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 12 (డిడి9 వార్త):**
రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులపై పూర్తిస్థాయి విచారణ జరిపి, విచారణ పూర్తయ్యేంత వరకు బిల్లుల చెల్లింపులు నిలిపివేయాలని సీపీఐ 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. ఈ మేరకు రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మార్కపురి సూర్య మాట్లాడుతూ, ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్‌కు సంబంధించిన రూ.13 కోట్లు 70 లక్షలను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం ఏడు ప్యాకేజీలుగా టెండర్లు పిలిచారని తెలిపారు. అయితే రామగుండం కార్పొరేషన్ పరిధిలోని కొందరు కాంట్రాక్టర్లు సిండికేట్‌గా మారి 0.5 నుంచి 1.5 శాతం వరకు మాత్రమే లెస్ పర్సంటేజ్‌తో పనులు దక్కించుకోవడం వెనుక అధికారులు-కాంట్రాక్టర్ల కుమ్మక్కు ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపించారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో ఆర్సీసీ పైపులు వినియోగించి నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలని వర్క్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ, టెండర్ పొందిన కాంట్రాక్టర్లు నాసిరకం పనులు నిర్వహించారని అన్నారు. ఆర్సీసీ పైపులకు



బదులుగా మట్టి పైపులు ఉపయోగించి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా యూజీడీలు నిర్మించారని ఆయన విమర్శించారు.

సీడీఎంఏ నిబంధనల ప్రకారం ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్‌ను కార్మికుల జీతభత్యాలు లేదా మున్సిపల్ అత్యవసర అవసరాల కోసం వినియోగించాల్సి ఉండగా, ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఈ నిధులను యూజీడీ పనులకు మళ్లించారని సూర్య ఆరోపించారు. దీంతో కార్పొరేషన్‌కు మరియు ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లిందని తెలిపారు.

అందువల్ల యూజీడీ నిర్మాణాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి, క్వాలిటీ కంట్రోల్ విభాగంతో పనుల నాణ్యతను పరిశీలించాలని ఆయన కోరారు. ఈ అవినీతిలో భాగస్వామ్యమైన అధికారులపై మరియు కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విజిలెన్స్ విచారణ పూర్తయ్యే వరకు బిల్లులు చెల్లించకూడదని, ఒకవేళ అధికారులు బిల్లులు చెల్లిస్తే శాఖాపరమైన మరియు న్యాయపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని మార్కపురి సూర్య హెచ్చరించారు.





## ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి పనిచేస్తే

# పేదల అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుంది

- **రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి12):::**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లకు, కౌన్సిలర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులపై అనేక బాధ్యతలు ఉన్నాయని, ప్రజలతో మమేకమై పనులు చేసినప్పుడే ప్రజల మన్ననలను పొందుతారని అన్నారు. మున్సిపల్ పట్టణాలలో ప్రజలు అనేక సమస్యలతో ఉంటారని, సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా విద్యతోనే మార్పు వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకునేలా చూడాలని, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పారిశుధ్యం పై దృష్టి సారించాలని, మున్సిపాలిటీలను సవ్యంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ,వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక రూపొందించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు ,అధికారులందరూ కలిసి పనిచేసి అభివృద్ధి, సంక్షేమాన్ని సాధించాలని కలిసికట్టుగా పనిచేస్తే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. అభివృద్ధితో పాటు, రోడ్డు భద్రత ,యువత మత్తుపదార్థాల బారిన పడకుండా ఉండడం, తదితర సామాజిక అంశాలపై కూడా దృష్టి సాధించాలని తెలిపారు.

రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ టి.కె.శ్రీదేవి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ ఛైర్మన్లకు, కౌన్సిలర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం సంతోషమని, నూతన ప్రజాప్రతినిధులు ప్రజల్లో ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన తీసుకుని వెళ్లాలని, ప్రజల కోసం పని



చేయాలని, ప్రజాక్షేత్రంలో ఉండాలని పిలుపునిచ్చారు.జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, కౌన్సిలర్లు దృష్టి సారించాలన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు ప్రజల సమస్యలు తెలుస్తాయని, మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మమేకమై ప్రజలకు సౌకర్యాలు, సేవలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉగాదికి సామూహిక ఇందిరమ్మ గృహ ప్రవేశాల కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను షెడ్యూల్ ప్రకారం ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేసే పలు ప్రభుత్వ పథకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, వీడియోల ద్వారా మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ కె వి వై కూరగాయల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రంజన్ మాసం ముస్లిం లకు ఎంతో పవిత్రమైంది..

- **కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం..**
- **సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం ను సన్మానించిన ముస్లిం సోదరులు.**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి12):::**
రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైందనీ కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం అన్నారు.. బుధవారం కేశంపేట మండల కేంద్రంలో ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదని అన్నారు..ముక్యంగా ఈ మాసంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో సుమారు 30రోజుల పాటు ఉపవాసాలు చేస్తారని అన్నారు..అనంతరం ముస్లిం సోదరులు సర్పంచ్ సంతోష శ్రీశైలం ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేశారథం,మంచి కృష్ణ, లాయక్, జావేద్, షబ్బీర్ తదితరులున్నారు..



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..

**అశ్వరావుపేట:మార్చి 12(డిడి9వార్త)**
అన్నపురెడ్డిపల్లి కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి *గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ * ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సమాజానికి ఎంతో పవిత్రమైనదని, ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేస్తూ పరస్పర సహాయ సహకారాల భావనను పెంపొందించే గొప్ప పండుగ అని అన్నారు. పేద మరియు మధ్యతరగతి ముస్లిం కుటుంబాలు కూడా ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ రంజాన్ తోఫాను అందజేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మతభేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్స వెంకట్ , వేముల రమణ , మండల యువజన నాయకులు వేముల నరేష్ బాబు , భానవత్ భీముడు ,ముస్లిం మత పెద్దలు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.






# స్టైపెండ్ పెంపు అమలు చేయాలి

- **అగ్రీ వర్సిటీ విద్యార్థుల ఆమరణ నిరాహార దీక్ష**

**రాజేంద్రనగర్ మార్చి 12 డిడి 9 వార్త**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీకి చెందిన పీజీ, పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థులు తమకు ఇవ్వాల్సిన స్టైపెండ్ పెంపును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. గత సంవత్సర కాలంగా ధర్నాలు, నిరసనలు, వినతిపత్రాల ద్వారా ప్రభుత్వ దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ..

విశ్వవిద్యాలయ పరిపాలన ఇప్పటికే పరిశోధక విద్యార్థుల స్టైపెండ్ పెంపును ఆమోదించి అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ అనుమతి లేకపోవడంతో అది అమల్లోకి రాలేదని తెలిపారు.ఈ పరిస్థితితో తీవ్ర నిరాశకు గురైన విద్యార్థులు తమ న్యాయమైన డిమాండ్ నెరవేరే వరకు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

అదేవిధంగా, స్టైపెండ్ పెంపుతో పాటు విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూ.500 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యా పరిశోధనల నాణ్యతను పెంచి తెలంగాణ వ్యవసాయరంగ అభివృద్ధికి విశ్వవిద్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని వారు తెలిపారు.ఈ దీక్షకు ఇతర విద్యార్థులు పలు విద్యార్థి సంఘాలు మద్దతు ప్రకటిస్తున్నాయి.ఈ దీక్షలో విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రాజ్‌కుమార్, కార్యదర్శి మనోజ్ కుమార్ గౌడ్, లోకేష్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు మౌనిక,సౌజన్య పాల్గొంటున్నారు.మా న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు ఈ ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని విద్యార్థులు ప్రభుత్వానికి హెచ్చరికతో కూడిన పిలుపునిచ్చారు.



# నెల్లుట్ల జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

**జనగామ మార్చి 12 (డిడి 9వార్త )**

లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, షార్పనర్లు, స్కేల్స్‌ను జగ్గం ఆనంద్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ విద్యార్థులు క్రమబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్, దామెర నాగరాజు, నర్సింగ రమేష్, యేనగందుల భాస్కర్, జెగ్గం అశోక్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

- **జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి.**
- **జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.**
- **నూతన సర్పంచులు గా ఎన్నికైన అందరికి శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి12):::**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయం చేసేందుకు ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలిపారు

గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారం గ్రామంలోని వర్ధమాన ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఒక రోజు శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్యతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కొత్తగా సర్పంచులుగా ఎన్నికైన అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మీరంతా మీ సమయాన్ని వృధా చేయకుండా గ్రామాభివృద్ధికి సమయాన్ని వెచ్చించాలని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అమలు చేసేలా ఎక్కడ ఎలాంటి వైరుధ్యాలు లేకుండా అధికారులు,ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేస్తేనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. 99 రోజుల పాటు పది అంశాలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ఇందులో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు కీలకంగా ఉండాల్సినందున వారికి సమగ్రంగా అవగాహన కల్పించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,ఏమైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్స్, అధికారులు నివృతి చేస్తారన్నారు. 99 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించి వారిని పథకాల అమలులో భాగస్వాములను చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందజేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఐడి కార్డులు కార్డులను,99 రోజుల ప్రణాళిక బుక్స్ అందజేయడం జరిగింది.

అనంతరం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలోని 10 ప్రధాన అంశాలను సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు, మండలాల అధికారులు, సర్పంచులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సులలో పాల్గొన్న మణుగూరు పోలీసు శాఖ..

- **డ్రగ్స్ రహిత తెలంగాణా నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు..**
- **మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఈగిల్ ఫోర్స్ డీఎస్పీ పుష్పన్ కుమార్ లు..**




**మణుగూరు. మార్చి 12 (డి డి 9వార్త)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "డ్రగ్స్ రహిత తెలంగాణ డ్రగ్స్ రహిత జనరేషన్" అనే బృహత్తర కార్యక్రమానికి తెలంగాణ లోని అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని,తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించేందుకు అందరం కలిసి కృషి చేయాలని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఈగల్ ఫోర్స్ డీఎస్పీ పుష్పన్ కుమార్ లు అన్నారు.గురువారం నాడు మణుగూరు పట్టణంలోని డి వి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి,తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, ఏవో రాహుల్ రెడ్డి,సమితిసింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఊకె కృష్ణవేణి మరియు అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు,పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.అనంతరం మధ్యాహ్నం మండలంలోని కూనవరం గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన మరొక అవగాహన కార్యక్రమంలో మణుగూరు సీఐ నాగబాబు పాల్గొని డ్రగ్స్ కి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు.కూనవరం గ్రామ పంచాయతీ మూడవ వార్డు మెంబర్ మిడిదొడ్ల లోకేష్ మాట్లాడుతూ యువత ఎక్కువగా డ్రగ్స్ బారిన పడి చెడిపోతున్నారని,తల్లితండ్రులు తమ పిల్లల కదలికలపై ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలని, డ్రగ్స్ మహమ్మారి నుండి యువతను, పిల్లల్ని కాపాడడానికి అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ నాగబాబు, ఎస్ఐ లు శ్రావణ్ కుమార్, నగేష్, ఉప సర్పంచ్ కోటం మనోజ్, వార్డు సభ్యులు మీడిదొడ్ల లోకేష్, ఎమ్ ఎల్ హెచ్ పి.వెంకటలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, టీచర్ లు,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ వారు స్కూల్ పిల్లలకు ఆట వస్తువులను పంపిణీ చేసి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.





# చత్తీష్ గడ్ లొ అడవిని వదిలిన అన్నలు...!!

- దండకారణ్యం సెక్రెటరీ పాపా రావు సైతం లొంగిపోయె,,,
- తుపాకులతొ భారీగా మిలట్రీ 108 మంది సరెండర్,,,
- చత్తీష్ గడ్ లొ భారీ డంప్ పోలీసులకు చిక్కెను,,,
- రూ3,,29 కోట్లనగదు,,కేజిన్నర బంగారం,పట్టుబడె,,,,
- లొంగినవాల్లకు రూ3,,50కోట్లు రివార్డు ప్రకటించె,,,,
- పెద్దమొత్తంలొ లొంగిపోవడం ప్రథమం,,,,

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త మార్చి 12**

అడవిలోని అన్నలు చత్తీష్ గడ్ లొ పెద్దమొత్తంలొ లొంగియోవడం దేశవ్యాప్తంగా సంచలనమైంది గతంలొను ఇప్పుడుకూడ ఎప్పుడు ఈలొంగుబాటు జరుగలేదు తుపాకులు ఎక్కుపెట్టి కాల్చుకుందాం నువ్వా,,,నేనా అనేవిధంగా అటుపోలీసులు, ఇటుమావొయిస్టులు కయ్యానుకి కాలుదువ్వేది ప్రతీరోజు చత్తీష్ గడ్ ,,బీజాపూర్ దంతెవాడ,,సుక్మాజిల్లానొ,,ప్లాంటేషన్ అడవుల్లోనొ ఎదురుకాల్పులు,,ఎన్ కౌంటర్లు మావొయిస్టులు మృతిచెందడం వంటిసంఘటనలు చోటుచేసుకునేది అటువంటిది వేసవికాలం ఎండలుముదరడం చెట్ల ఆకులురాలి అడవులు పల్చబడటం షెల్టర్ జోన్ లేకుండా పోయింది, మరొకవైపున కేంద్రంవిధించిన ఆపరేషన్ కగార్ సమయం మార్చి 30 గడువుదగ్గర పడుతుంది ఈలోగా లొంగిపోతె ప్రాణాలు దక్కుతాయి లేకపోతె ఎన్ కౌంటర్లలొ ఏరిపారేస్తాం అని అమీషా హెచ్చరించిన విషయం విదితమె..

**భారీమొత్తంలొ లొంగుబాటు కలకలం,,,!!**

చత్తీష్ గడ్ లొ భారీమొత్తంలొ మిలట్రీ 103 మంది ఆయుదాలతొ ప్రభుత్వానికి బుధవారం లొంగిపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది అమీనా హెచ్చరించిన ఆపరేషన్ కగార్ మార్చి 30 భయందొళనకు గురిచేసింది బతికుంటె బచ్చలాకు తినిబతకవచ్చును అన్యాయంగా అడవుల్లొ ఎదురుకాల్పుల్లొ ప్రాణాలను కోల్పోవడం ఎందుకని నిశ్చయించుకున్నట్లుంది, చత్తీష్ గడ్,,,ఓడిశా,,దండకారణ్యం ,,మొత్తానికి స్పెషల్ జోనల్ కమిటి మిలట్రీ అంతా చత్తీష్ గడ్ ప్రభుత్వానికి లొంగిపోయారు,,భారీగా లొంగిపోన రాష్టాల్లొ వారంరోజులకు ముందు తెలంగాణా డి జి పి/ సి ఎం ఎదుట మిలట్రీ 136 మందిలొంగిపోవడం,,చత్రీష్ గడ్ లొ 103 మంది లొంగిపోవడం రెండొవదిగ నిలిచింది,

**అగ్రనేతపాపారావులొంగుబా టు ఆశ్చర్యమె,,,!!**

దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటి కార్యదర్సిగా పనిచేస్తున్న పాపారావు అలియాస్ కోస సైతం చత్తీష్ గడ్ పోలీసులు,,ప్రభుత్వం ఎదుట మిలట్రీటీమ్ తొ సరెండర్ కావడం ఆశ్చర్యం కలిగిస్తుంది, కగార్ డెడ్ లైన్ మార్చి 30 దగ్గరపడుతుంది అడవిలొ ఉండిప్రాణాలు పోగొట్టుకోవడం ఎందుకని లొంగిపోయినట్లు తెలుస్తుంది, పాపారావు మొదటగా ఉద్యమాన్ని వదిలేది లేదనె సంకేతాలిచ్చెను దేవ్ జి,,మల్లారాజిరెడ్డి,,బడేదా మొదర్,,చంద్రన్న,,సబితక్క లొంగిపోయిన విషయం విదితమె 15 రోజులు దాటింది గ్రేహౌండ్స్ బలగాలు 10 వేలమంది దండకారణ్యం,,ప్లాంటేషన్ చుట్టుముట్టాయి మిలట్రీ టీమ్ ,పాపారావు కోసం అడవులను జల్లెడపడుతున్నాయి ఈక్రమంలొ లొంగుబాటుకు దారితీశాయి,,దండకారణ్యం మొత్తానికే ఖాళీ అయిట్లుందని పిస్తుంది,,



# పలు శుభకార్యాల్లొ పాల్గొన్న మాజీ MLA మెచ్చానాగేశ్వరరావు...

**అశ్వారావుపేట:మార్చి 12 (డిడి 9వార్త)**

వినాయకపురం (గ్రామం) లో తుంపాటి రమేష్ గారి కుమార్తెల ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ లో గూడవర్తి వెంకటేశ్వరరావు గారి మనవడి బారసాల వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. అచ్యుతాపురం(గ్రామం)లో శ్రీశ్రీశ్రీ పొలమాంబదేవి అమ్మవారి తీర్థ మహోత్సవాల్లో బాగంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు...ఈ సందర్బంగ్ అందరితో ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జుజ్జూరి వెంకన్నబాబు, దొడ్డ రమేష్,మాజీ MPP జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,ములకలపల్లి మాజీ ZPTC సున్నం నాగమణి,జూపల్లి రమణరావు, బిఆర్ఎస్ నాయకురాలు కాసాని నాగ శేష పద్మ(చంద్ర మోహన్),ఆరేపల్లి సౌజన్య(గోవింద్),సంకా ప్రసాద్,మోహన్ రెడ్డి, జజ్జురవరపు శ్రీరామ్ మూర్తి,తాటి ప్రదీప్ చందర్,మండవ సత్య,మోటూరి మోహన్,మాజీ సర్పంచ్ నారం రాజ్ శేఖర్,వేదాంతపురం ఉప సర్పంచ్ వీరరాజు, అచ్యుతాపురం ఉప సర్పంచ్ పాకనాటి నాగేశ్వరరావు,ఉస్మాన్,ఆసిఫ్,రెహమాన్,వెంకన్న, ధర్మ,చందా కుమార్ స్వామి,పంబి శ్రీను,పాకనాటి సత్యనారాయణ,తెలమేకల కన్నయ్య,లక్ష్మి నారాయణ,కోతమర్తి అప్పారావు,బెల్లం గణేష్,కాసిని చిన్న రాయుడు,కిన్నెర శ్రీను,శ్రీకాంత్,వంశీ, సంతోష్ తదితరులు ఉన్నారు.







# ప్రజల ఆరోగ్యమెలక్షంగా వైద్యసేవలు..!!

- చుట్టుపక్కల ఎనిమిది జి పి లప్రజలకు ఈ ఆసుపత్రినె విద్యం,,,
- ప్రజలకు మెరుగైన వైద్యంచే యడంలొ డాక్టర్ రంజిత్ ఆహర్నిశలు,,,
- ఆసుపత్రిలొ మెగావైద్యశిబిరా రానికి విశేష స్పందన,,,
- వైద్యాదికారి రంజిత్ ఆద్వర్యం లొ మెగాశిబిరం ఏర్పాటు,,,




**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త మార్చి 12**

ఏజెన్సీప్రజలు ఆరోగ్యంగా ఉండెందుకోసం ప్రభుత్వ ఆసుపత్రులలొ మెరుగైన వైద్యం అందిస్తున్నారు ప్రజలు వైద్యంకోసం పట్టణాలకు వెల్లివేలాది రూపాయలను వృథాగా ఖర్చుచేస్తున్నారు అందుకోసం ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రజలు వ్యాదులబారిన పడకుండా చూడాలని శిబిరానికి వచ్చిన వైద్యులు ఆకాక్షించారు కాటాపురం పీ హెచ్ సి వైద్యులు డాక్టర్ రంజిత్ సేవలు ప్రజలు మరువలేకపోతున్నారు ప్రజలు వ్యాదులబారిన పడకుండా డాక్టర్ ,,సూఫర్ వైజర్ సమ్మయ్య, ఎల్ టి ,,పార్మసిస్టు,,స్టాప్ నర్సు,, హెల్త్ అస్టెంట్లు,,ఏ ఎన్ ఎం లు ఆశావర్కర్లు సేవలను చేస్తున్నారు, గురువారం ఆసుపత్రిలొ నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు విశేషస్పందన వచ్చింది దామొరవాయి, పంబాపురం, గంగారం, నర్సాపురం, బెస్తగుంపు,,ఎస్సీకాలనీ,, బీరెల్లి,,భూపతిపురం గ్రామాలనుంచి మహిళలు, యువకులు,,మగవాల్లు,,పిల్లలు,,రకరకాలు వ్యాదులతొ బాధపడుతున్న పేషంట్లు పరీక్షలు చేయించుకుని వైద్యంతీసుకున్నారు, హెల్త్ అస్టెంటు మొగిలిపెల్లిముత్తయ్య,,సీనియర్ ఏ ఎన్ ఎం రాజ్వరీ,,పంబాపురం,,దామెరవాయి, నర్సాపురం,,అంకంపెల్లి, గంగారం ఆశావర్కర్లు తదితరులు కాటాపురం ఆరోగ్యకేంద్రంలొ ప్రస్తుతం వేసవి ఎండల తీవ్రత బాగాపెరుగుతున్నాయి సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందుజాగ్రత్తగా ఈవైద్యశిబిరం ఎంతగానో దోహదపడుతుందని శిభిరానికి వచ్చిన వరంగల్,,హైద్రాబాద్ వైద్యులు తెలిపారు వర్షాకాలం రెండునెలలు ఉన్నందున వ్యాదులు సోకకుండా ఉంటుందన్నారు







## వేట ఆధ్వర్యంలో ఉమెన్స్ డే వేడుకలు

# ఘనంగా నిర్వహణ చైర్మన్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి మార్చి 12(డిడి 9 వార్త)**

వేట ఫౌండర్ & చైర్మన్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమెన్స్ డే వేడుకలను పాలకుర్తి మండలంలోని శ్రీ సోమేశ్వర్ కల్యాణ మండపంలో పెద్దఎత్తున ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల సాధికారతను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, మహిళలు మరియు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మహిళల ప్రతిభను ప్రోత్సహించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాటలు, నృత్య ప్రదర్శనలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలు, విద్యార్థినులు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలు మరియు విద్యార్థినులకు వేట సంస్థ ఆధ్వర్యంలో మెమోటోలు అందజేసి సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని అన్నారు. మహిళలు తమ ప్రతిభను మరింతగా వెలుగులోకి తీసుకువచ్చి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని మహిళలు మరింత అభివృద్ధి చెందాలని సూచించారు.. ఈ సందర్భంగా వేట ఫౌండర్ & చైర్మన్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం సమాజం మొత్తం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు వచ్చి ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుకోవాలని పేర్కొన్నారు. మహిళల సాధికారత లక్ష్యంగా వేట సంస్థ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలకు ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా మహిళల అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు అనంతరం ఉమెన్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ (వేట) బ్రోచర్‌ను ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మరియు వేట ఫౌండర్ & చైర్మన్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు, మహిళల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు

# గాంధీనగర్ గ్రామంలో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం

- **మంత్రి సీతక్క చొరవతో తాగునీటి సమస్యకు పరిష్కారం**



**గోవిందరావుపేట, మార్చి 12( డి డి 9 వార్త )**

మండలంలోని గాంధీనగర్ గ్రామంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంటును గురువారం,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గురువారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మలా వెంకన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో గాంధీనగర్ గ్రామ ప్రజల దశాబ్దాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. చిన్న గ్రామాల అభివృద్ధే మంత్రి సీతక్క లక్ష్యమని, గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పునర్నిర్మాణంలో భాగంగా పెయింటింగ్, బెంచీలు, కుర్చీలు అందజేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మంచి ఆంగ్ల పరిజ్ఞానం ఉన్న ఉపాధ్యాయురాలిని నియమించడం గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మలా వెంకన్న కృషికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, బూర సురేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కుసుంబాయి తండాలో పరిశుభ్రత కార్యక్రమాలు

**జనగామ మార్చి 12(డిడి 9వార్త)**



జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కుసుంబాయి తండా గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ ఆదేశాల మేరకు పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామపంచాయతీ నుండి పాఠశాల వరకు ఉన్న మోరిని శుభ్రపరిచి చెత్తను తొలగించారు. అలాగే రామన్నగూడెం కాలనీలో దోమల నివారణ కోసం ఇళ్ల పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు

# పది విద్యార్థులకు బీపీ నాయక్ స్పెషల్ గోల్డెన్ ఛాన్స్

**బోనకల్,మార్చి12,(డీడీ9 వార్త):**

శనివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటిసారిగా పబ్లిక్ ఎగ్జామ్స్ రాయబోతున్న పదవ తరగతి విద్యార్థులకు అండగా ఉంటూ, భరోసా కల్పిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు బిపి నాయక్ విద్యార్థులకు లేఖలు రాశారు. ఈ సందర్భంగా మండలంలో పలు పాఠశాలలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వాళ్లలో మనోధైర్యాన్ని నింపారు. పరీక్షలకు పూర్తిగా సంసిద్ధం అయ్యేవిధంగా ఉత్సాహాన్ని నింపారు. కస్తూర్బా విద్యార్థులకు పరీక్ష కిట్ లను అందజేశారు. అడ్వకేట్ మోర్ల వంశీ, చవల రాజేష్, భూక్యా గోపి లతో కలిసి బోనకల్ హైస్కూల్, రావినూతల హైస్కూల్, షైన్ హై స్కూల్, సెయింట్ మేరీస్ హై స్కూల్, కస్తూర్బా పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు బాగా రాయాలని, ఒత్తిడికి గురి కావద్దని శాంతంగా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ ఎండాకాల సమయంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ తగినంత నిద్ర ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ ప్రిపేర్ అవ్వాలని సూచించారు. ఈ పరీక్షలు మీ భవిష్యత్తును నిర్ణయించలేవు కానీ విద్యార్థులు పెట్టే శ్రద్ధ పెట్టిన శ్రమ వారి ఆత్మవిశ్వాసం వారి జీవితాన్ని పూర్తిగా రూపొందిస్తాయని అన్నారు. వంశీ మాట్లాడుతూ ఈ సమయంలో విద్యార్థులు ఒంటరి కాదు వారితోపాటు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మన తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు పూర్తిచేసి మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ పిల్లలను ప్రోత్సహిస్తూ బంగారు అవకాశాలను వారి ముందు పెట్టారు. మండలంలో మొదటి మూడు ర్యాంకులు (కనీసం ఒక బాలిక) సాధించిన వారికి బీపీ నాయక్ తో పాటు విమానంలో ప్రయాణించే అవకాశం. మండలంలో మొదటి పది ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, టాటా కన్సల్టెన్సీ కంపెనీ, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా లాంటి దిగ్గజ కంపెనీల క్యాంపస్ సందర్శన లేదా శ్రీహరికోటలోని ఇస్రో పరిశోధన కేంద్ర సందర్శించే అవకాశాన్ని ఇచ్చారు. మండలంలో మొదటి పది ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఒక గంటపాటు ఐఏఎస్ లేదా ఐపీఎస్ అధికారితో సంభాషించే అవకాశంతోపాటు వారితోపాటు లంచ్ మీటింగ్ ను ఆఫర్ చేశారు. ఈ బంగారు అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ పరీక్షల సమయంలో మొబైల్ వాడకం తగ్గించి పూర్తిగా జాగ్రత్త సబ్జెక్టుల మీద కేంద్రీకరించి గొప్ప విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

# పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం ప్రజా ప్రతినిధుల బాధ్యత

- **ప్రజలకు సంక్షేమ పథకాలు చేరేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలి – గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కీలకం : జిల్లా కలెక్టర్ అంకిత్**







**అశ్వారావుపేట:మార్చి 12 (డిడి 9వార్త)**

పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం ప్రతి ప్రజా ప్రతినిధి బాధ్యత అని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని కొత్తగూడెం క్లబ్‌లో గురువారం నిర్వహించిన సర్పంచులు, వార్డు సభ్యులు మరియు ఇతర ప్రజా ప్రతినిధుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తన పాటతో సభలో పాల్గొన్న వారందరినీ ఉత్సాహపరిచారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి చేరేలా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం లభించిందంటే అది పూర్వజన్మ సుకృతంగా భావించాలని అన్నారు. అందిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సేవే లక్ష్యంగా, ప్రజల శ్రేయస్సే పరమావధిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. పేదల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు మరింత కృషి చేయాలని తెలిపారు .

తన నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతిరోజు తెల్లవారుజామున ఐదు గంటల నుంచి పది గంటల వరకు అత్యవసర కేసులకు చికిత్స అందిస్తున్న వైద్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు సేవలందిస్తున్న వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు.

కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ ముందుగా మండలాల వారీగా ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్లను పరిశీలించారు. సర్పంచులు, వార్డు సభ్యులకు అందజేస్తున్న శిక్షణ కిట్లు, ఐడీ కార్డులను పరిశీలించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం వైద్య శాఖ ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రాన్ని సందర్శించి అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను పరిశీలించారు. శిక్షణా కేంద్రంలో మండలాల వారీగా ఏర్పాటు చేసిన సిట్టింగ్ ఏర్పాట్లను పరిశీలించి ప్రజా ప్రతినిధులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రస్థాయిలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయబడిందన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ ఉపసంఘ సమావేశంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన విధి విధానాలను చర్చించి తదుపరి కార్యాచరణపై మార్గదర్శకాలు జారీ చేశారని తెలిపారు. ఈ ఉపసంఘంలో మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉన్నారని తెలిపారు .

మార్చి 6న ప్రారంభమైన ఈ కార్యక్రమం జూన్ 12 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఈ 99 రోజుల కార్యాచరణను పలు ప్రధాన అంశాల ఆధారంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్యం, పెండింగ్ సమస్యల పరిష్కారం, ఆరోగ్యం, రోడ్డు భద్రత , సంక్షేమ పథకాల అమలు, బాలల భద్రత, మాదకద్రవ్యాల నివారణ, వ్యవసాయం, విద్య, యువత మరియు క్రీడలు, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై శాఖల వారీగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య కార్యక్రమాలు, ఏప్రిల్ 13 నుండి 18 వరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు, ఏప్రిల్ 20 నుండి 25 వరకు సంక్షేమ పథకాల అమలు సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పాఠశాలలు, కళాశాలల్లో “పిల్లల భద్రత - డ్రగ్స్‌కు నో” అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని చెప్పారు. మే 4 నుండి 9 వరకు వ్యవసాయ రంగానికి సంబంధించిన కార్యక్రమాలు, మే 11 నుండి 16 వరకు విద్యా రంగంపై ప్రత్యేక సమీక్షలు, మే 18 నుండి 23 వరకు యువత మరియు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు . మే 25 నుండి 30 వరకు మహిళల సాధికారతపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జూన్ 1 నుండి 12 వరకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు

ఈ కార్యక్రమం సమర్థవంతంగా అమలు కావడానికి ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించామని కలెక్టర్ తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా చూడడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.

శిక్షణలో భాగంగా పంచాయతీరాజ్ చట్టంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని శాఖలు తమ పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే విధంగా ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజా ప్రతినిధులు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామాలు, పట్టణాల్లో అమలు చేసి అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల మధ్య సమన్వయాన్ని పెంపొందించే గొప్ప కార్యక్రమమన్నారు. వివిధ శాఖల సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు కనుగొనేందుకు ఈ 99 రోజుల కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచలో గత 27 సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలు మందగించాయని, ఇప్పుడు ఎన్నికైన కార్పొరేటర్లు ఈ 99 రోజుల కార్యాచరణను సద్వినియోగం చేసుకొని డివిజన్లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువ కావడంతో పాటు గ్రామాలు, పట్టణాల్లో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి ఇది మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు.

అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ శాఖల పనితీరు, సంక్షేమ పథకాలు, సమస్యల పరిష్కార విధానాలపై అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామాల్లో లేదా పట్టణాల్లో సమస్యలు వచ్చినప్పుడు ఏ శాఖను సంప్రదించాలి, ప్రభుత్వ పథకాలను ఎలా అమలు చేయాలి అనే విషయాలను వివరంగా తెలియజేస్తామని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులు ఈ శిక్షణలో వివరాలు అందిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకువెళ్లడంలో ప్రజా ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను క్లీన్ అండ్ గ్రీన్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమం లో భాగంగా విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖలు, గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా పరిషత్, పంచాయతీ రాజ్, మున్సిపాలిటీ తదితర శాఖలు తమ పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలపై తీసుకోవలసిన చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మరియు మాస్టర్ ట్రైనర్లు నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు వివిధ ప్రభుత్వ పథకాలు, వాటి అమలు విధానం, గ్రామాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమాచారాన్ని అందించారు.ప్రజా ప్రతినిధులు శిక్షణా, సంక్షేమ పథకాలు,. తలెత్తిన సందేహాలను జిల్లా అధికారులు నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమం లో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ,,ఏ డి ఏం ఏ జిల్లా నోడల్ అధికారి జోత్స్న, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ లలిత కుమారి ,ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, అశ్వరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, ,ఆర్ డి ఓ మధు, గృహ నిర్మాణ శాఖ పి డి రవీందర్ నాథ్, వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డి సి హెచ్ ఓ రవిబాబు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డి పి ఓ సుధీర్ అన్ని శాఖల జిల్లా అధికారులు నూతనంగా సర్పంచులు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

